క్రేన్ కథల పోటీలో
కన్సొలేషన్ బహుమతి
పొందిన కథ

# గల్లీ కిల్లర్

- యర్రమిల్లి విజయలక్ష్మి



శంకర్ చక్రవర్తిలా ఫీలవుతున్నా
చిరిగిన నిక్కరు జేబులో ఐదు పెద్దనో
ఐదు కోట్లన్నంత బరువుగా వున్నాం
చుక్క గొంతు జారితే చాలు పిచ్చకిక్కెక్కిం
నాటుసారాపేకెట్ అదరగొడుతు
మసాలా వాననతో ఘు
ఘుమలాడుతూ నోరూరిస్తున్న పలా
పొట్లం కారీబాగ్‌లో ఎదురుగా వున్నాం
ఉబ్బితబ్బిబ్బై పోతున్నాడు శంకర్. మం
మందు విందు దొరక్క చాలా రోజులైం
క్రిందటేడాది పెద్దపని దొరికినప్పు
వాడిల్లాటి ఆనందాన్నే అనుభవించా
మళ్ళీ ఇంత వరకూ ప్లాటుఫాం మీ
పాసెంజర్స్ విసిరి పారేసిన ఎంగిలి కూ
అదీ కాట్ల కుక్కల్లా ఒకరితో ఒక
పోట్లాడుకునే! .. తప్పదు. ఆకలి మ
సేత ఎంత పనైనా సేపిస్తది. కా
కడుపును శాంతింప సెయ్యాలం
తమలాటోళ్ళకి రోజూ యుద్ధం తప్ప
సరిగ్గా విజయవాడ జంక్షన్‌లో అటువం
యుద్ధసన్నివేశంలో వుండగానే అయ్యగ
కంట్లో పడ్డాడు. అప్పటికి రెం
రోజుల్నించి గ్రామలో ఎవ
తిండిలేదు. ఎంత ప్రయత్నించినా ఒక్క
పైసాన్నా దొరకలేదు. అప్పుడే 'నవజీవ
చెన్నైనుండి వచ్చింది. సత్తిపండు
వట్టావుచ్చుకుని 5లో ఎక్కాడు.
కంపార్టుమెంటులోని చెత్తాచెదారం ఓమూలకి లాగి పాసింజర్స్ దగ్గర్నించి పావలా అర్థ అడుక్కుని తెస్తాడాడు. మిగతా ముగ్గురూ తనూ, గోపి, సాంబయ్య ఊరికి బండంతా ఆసివర్నించి ఈసివరికంటా సూసుకుంటా తిరుగతున్నాం. పెద్ద జంక్షన్ గదా రైలొచ్చినప్పుడల్లా యమ రద్దీగా వుంటుంది. గోపిగాడు కోసేటానికే వెర్రోడి జేబన్నా దొరకుద్దేమోనని దొంగ సూపులు సూసుకుంటూ తిరగతన్నాడు. సరీగా అప్పుడే ఓ పెద్దాయన మరదేటో నిండుగా వున్న కర్డ్‌రైస్ పాకెట్ .. ఇదిగో .. అబ్బాయి' ... అంటూ సరిగ్గా నన్నే పిలుస్తూ బయటికి ప్లాటుపాం మీదికి కిటకీలోంచి ఇసిరేసాడు. తను లగెత్తి అందుకోబేయెంతలో గోపి, సాంబ మీదికి దూకేసి తనసేతిలోని పాకెట్ లాగేసుకుంటున్నారు. ఆకలి మీదున్నాడేమో .. పిచ్చికోపం వచ్చేసింది ఇద్దర్నీ సెరోసేత్తో కోడిపిట్టల్లా మెడబట్టి రగతాలు కారేలా తలలుడీకొట్టేశాడు. టీ అమ్ముకునే సీనిగాడు

పెట్లోంచి ఊడుస్తున్న సత్తిగాడు లగెత్తుకొచ్చి ఇడిపించక పోతేనా ... ఇద్దరూ దెబ్బకి సచ్చుండోళ్ళు.

పెద్దాయన "అరెరె ... ఏవిట్రా అది ! వాళ్ళని చంపేస్తావా ఏమిటి ?' అని తన సీట్లోంచి లేచి డోర్ దగ్గరకు వచ్చి అరవసాగాడు. ఈ కొట్లాటలో నంజుకోను నిమ్మకాయ ముక్క వేసి వున్న తెల్లని పెరుగన్నం నేలపాలైంది. చేతికందిన అన్నం నోటిదాకా రాకుండా మట్టిపాలై పోయిందన్న బాధ తన్ని శివాలెత్తించేసింది. ఆ నిమిసంలో వాళ్ళు మనకు పరమ శత్రువుల్లా అనిపించారు. బక్క ఎదవలు ... పాపం ... కోలుకోటానికి వారంపట్టింది. అది మాములే .. ! ఆకాసేపే పీకలు తెగ్గోసుకునేంత కోపం ... ! మర్నాటి నుంచి దోస్తులే .. !

శంకర్ తన ముఠాని తప్పించుకుని మునిసిపల్ పార్కుకి పోయి ఒక మూల బోగన్‌విల్లా పొదలో కూర్చున్నాడు. వాళ్ళకి కనిపిస్తే తనకి చిన్నముక్క కూడా దక్కదు. ఆవురావురంటూ మొత్తం లాగించేస్తారు. తనకన్నా దరిద్రులు ఎప్పుడూ పొట్టలు ఎన్నుకతుక్కుని ఆకలితో నకనకలాడుతుంటారు. తన విందులో భాగాన్ని కొస్తారని తప్పించుకొచ్చాడు కాని శంకర్ స్నేహితుల్నే తలుచుకుంటున్నాడు. అయినా ఈ ఖరీదైన అరుదుగా దొరికే విందు నలుగురితో పంచుకోవటం వాడికెంత మాత్రం ఇష్టంలేదు. వాళ్ళ గురించిన ఆలోచన మానేసి అయ్యగారి మీదికి దృష్టి మరల్చుకున్నాడు. తనుసాంబ వాళ్ళతో దొమ్మీకి దిగిన రెండ్రోజులకే ఆరినౌకరు తన్ని ఎతుక్కుంటూ వచ్చాడు పట్టేసి 'అయ్యగారు పిల్చక రమ్మన్నారు.' అంటూ తన్ని నోరెత్తనివ్వకుండా ఆటోలో కూలేసి లాక్కెళ్ళాడు. ఎందుకో ఏమిటో తెలవక తనెంత బయపడి పోయిండో! పోలీసాయనేమోనని అదిరి పోయాడు. అయిందానికీ కాని దానికీ మరి పోలీసుల కళ్ళన్నీ తమపైనే వుంటాయి. ఎక్కడ సిన్న దొంగతనం జరిగినా, కొట్లాట జరిగినా ముందు మన్ని గాలమేసి పట్టేసి బొక్కలోకి తోసి ఇసారణంటా ఉతికి పెడతారు. గోపీగాడు మరీని .. పాపం వాడ్ని జేబు దొంగల లిస్టులో కెక్కించేసి టేసిన్లకాడ బస్టాండుకాడ పెద్ద పెద్ద ఓటేళ్ళకాడ కేడీల పోటోవుల్లో కలిపేసారు. ఆడుపాపం కత్తిరేసిన జేబీలు తక్కువే, కొట్టేసిన డబ్బూ తక్కువే ... అయినా పోలీసుల్ని తప్పించుకోలేక అల్లాడిపోతుండాడు. పెద్ద పెద్ద దోపిడీలు, హత్యలు జరిగినప్పుడు కూడా అసలోళ్ళనొదిలి ఆల్లు తమసుంటి వీధి పిల్లల్నే ఎత్తుకెడతారు. ఎంగిలి కూడు కోసం కుక్కల్లా వరిగెత్తే వాళ్ళని వట్టుకుని లాఠీలతో కుళ్ళబొడుస్తారు. ఏ నేరం సెయ్యకపోయినా కేడీల్లాగా, రౌడీల్లాగా, హంతకుల్లా సూసి ఆల్ల పతాపమంతా మామీదే సూపెడతారు. అందుకే పెద్దాయన పోలీసాయిన గాని కాదు గందాని బోదిరిపోయాడు తను. తీరా బంగ్లాకెళ్ళాక తెలిసింది పోలీసు మనిసికాదని, తన ఇవరాలు కొద్దిగా అడిగాడు. ఇంటి కాడ్నుంచి ఎందుకు పారిపోయొచ్చావన్నాడు. పనిస్తే సేస్తావా అన్నాడు. నిజాయితీగా వుండాలనీ, చెప్పిన పని దేవుడిక్కూడా తెలవకుండా గమ్మున సేసెయ్యాలన్నాడు. తేడా పాడా వస్తే కతవైపోతావన్నాడు. సెప్పింది సెప్పినట్టు మూడోకంటికి తెలవకుండా సేస్తే ఐదొందలిస్తానన్నాడు .. పనయ్యే వరకూ తిన్నంత, తాగినంత నీ ఇష్టమన్నాడు. ఆనుపాను సూసుకుని త్వరగా పనిలోకి దిగాలన్నాడు. ఆయన సెప్తుంటేనే తను ఏంసెయ్యాల్లో .. ఎప్పుడెట్టు సెయ్యాలో .. సేసాక ఏం సెయ్యాలో పదకం మనసులో ఏసేసుకున్నాడు. ఆనక తను కవురుపెడితే కాని ఇటు రావద్దన్నాడు. పనే మాత్తరం బెడిసికొట్టినా ఆ అవతలోడే ఎత్తేస్తాడు నాపూచీ ఏం లేదు. ఒళ్ళు దగ్గరుంచుకుని ముందే మంచి పదకం ఏసుకుని పన్లోకి దిగమన్నాడు. ముందు తను బయపడిపోయాడు. ముచ్చెమటలు కమ్ము కొచ్చాయి. ఆయన దెయిర్రం చెప్పాడు .. నువ్వు సేగలవు .. సిన్నోడివైనా నీకాదిటవు వుంది. నీకన్నా పెద్దోళ్ళ నిద్దరిని కోడిపెట్ట మెడ ఇరిసినట్లు ఇరిసేసావు. ఆల్లింకా బతికున్నారా ఆడే సచ్చారా ? అని పరాచికమాడాడు. ఒకేళ గురి కాని తప్పిందనుకో .. పోలీసోళ్ళకి



ఫికరులేకుండా తప్పించుకో .. సెప్పాగా నీకు పని పురమాయించడమే .. ఆనక నీసావునీది! ఎట్టాసేత్తావో .. ఎట్టా తప్పించుకుంటావో .. నీ ఇష్టం. అని కొన్ని ఇవరాలిచ్చి అంపేసాడు. తరువాత వారం రోజులు ఎవురికీ అగపళ్ళేదు. రహసెంగా ఆడి ఇంటికాడే మాటేసి ఆడి అలవాట్లు, అనుపానులన్నీ అట్టేసాడు. ఎట్టాగైనా అయ్యగారప్పగించిన పని సేసి ఆరిసేత శబాసనిపించుకోవాలని ఎర్రిపట్టుదలోచ్చేసింది. పనైపోనాదిగాని అయ్యగారు మాత్రం కనిపించ లేదు. ఇంకాసిని డబ్బులడుగుదావనుకున్నాడు. ఐదొందలు తినేసాడు. కొద్దిగా జతగాళ్ళకోసం కూడా కర్సుపెట్టాడు.

శంకరం కడుపు నిండా తినేసి ఆకునాకేసి దూరంగా వడేసాడు. పంపుదగ్గరకెళ్ళి పొట్టనిండా నీళ్ళు తాగాడు చికెన్ బిర్యానీ ఘాటు మసాలా .. మందు కొట్టకుండానే మత్తు మత్తుగా ఉంది ఎక్కడన్నా పడుకుంటే వళ్ళెరగని నిదుర ముంచుకొచ్చేట్టుంది పడుకుంటే. ఎట్టా ముందయ్య గారి దగ్గరకెళ్ళాలి .. నిద్రమత్తు విదుల్చుకుని ముఖాన చన్నీళ్ళు కొట్టుకుని బరువుగా నడుచుకుంటూ పార్కు బయటికి వచ్చాడు. మనోరమ రోడ్డెక్కుతుండగా ఎదురవనే అయ్యాడు సత్తిగాడు .. 'ఏరా! శంకరం పొద్దుటేల్నుంచి అగపడ్డేదు అటేడకి .. అంటూ తగిలాడు .. శకునపచ్చి .. ఇక ఇడిసిపెట్టడు .. అని మనసులో విసుక్కుని తన

మాట చెప్పకుండా ఎదురు .. నువ్వేడికిటు ... అల్లంతా ఏరి ?' ప్రశ్నించాడు.

"నీకోసమే గంటసేపట్నించి దేవులాడ తన్నా .. సాంబగాడికియ్యాల 50 దొరికింది" ఎంకట్రావు ఓటల్లో మనందరికీ పార్టీ ఇత్తన్నాడు. బేగా పద పోదారి .. ఆళ్ళంతా ఆడ్నే వున్నారు .. అన్నాడు సత్తిగాడు.

'ఆడి పార్టీమాట దేవుడెరుగు .. ముందునాకాడున్నాది కాజేత్తరు .. దొంగనాయాళ్ళు .. అనుకుని' నూ నడుత్తా వుండు .. ఎంబడేవత్తా ..'

"వచ్చె .. మళ్ళీ అటేడకి ... ?"

'ఈడొదల్డు జిడ్డుగాడు !' అని వినుక్కుని" వత్తన్నా వదమన్నానా ..సులబాకెళ్ళొత్తారా ..

'సత్తిగాడు పెళ్ళున నవ్వాడు .. ఓర్నీ! ఇంకా యాడికోననకుండా .. బేగిరా పోదారి .. ఆళ్ళంతా మనకోసం సూస్తుండారు.'

'అవ్మో .. ఆళ్ళగ్గాని తనకాడ డబ్బుండా దని తెలిసిందా ... పప్పు బెల్లం అయిపోద్ది. మళ్ళీ మరో బేరం దొరికే వరకూ దీంతోనే గడపాల .. ఈ సారి సొక్కాలాగూ తీవించు కోవాల. గుడ్డలు బొత్తిగా సిరిగిపోయాయి.

అవతల సత్తిగాడు న్యూఫేమస్ కిళ్ళీకొట్టు దగ్గర తచ్చాడుతున్నాడు. శంకర్ అటు ఇటు చూసుకుంటూ సులభా కాంప్లెక్సులోకి వెళ్ళి వెనక తట్టు నుంచి గోపాలకృష్ణా పక్కసందులోకి దూరి లగెత్తాడు. ఎర్రినాయాల .. తనకోసం సూస్నూసి ఎల్లిపోయుంటాడు తిట్టుకుంటా .. సత్తిగాడు మంచోడు .. ఆడేకాదు గోపీ గాడు సాంబ కూడా మంచోళ్ళే ! ఎవురికి పది రూపాయలు దొరికినా అందరూ పంచుకు తింటారు. సత్తిపెట్లాడ్సి ఐదూపదీ సంపా దిత్తాడు. గోపిగాడు టేసన్లో, బస్టాండులో, సినిమా అళ్ళకాడ .. ఏడ కూత రద్దీగుంటే ఆడ దూరిపోయి సేవాటం సూపిత్తాడు. ఒక్కోతూరి దొరికిపోయి సావుదెబ్బలుతింటాడు. సాంబయ్యయితే రైల్వే కూలీల కన్నుగప్పి పాసెంజర్ల సామాన్లు ఎత్తుకెళ్తాడు. సామాను మోసి అళ్ళేంతిస్తే అంతుచ్చుకుంటాడు తను సరే. అయ్యగారి దయవల్ల తనకిప్పటికో దారి దొరికింది కాని ఇదెప్పుడూ వుండదు. ఆకలేసినప్పుడు ఎట్టాగొట్టా కాసిని డబ్బులు సంపాదించుకుని కడుపుకింత తిని, పంపు దగ్గర నీళ్ళు తాగి స్టేషన్లో ఆగివున్న ఏ గూడ్సు బండిలోనో ఓవర్ బ్రిడ్జికిందో తలదాచుకోవటం అందరూ ఏదో కారణంగా అమ్మ, నాన్నల మీద అలిగి పారిపోయొచ్చినాళ్ళే. ఒక్క సత్తిగాడికి మాత్రం ఎవురూలేరు. తల్లెవరో తండ్రెవరో తెలియదు అనాద. ఎందుకలా అట్టా

> "సిన్నప్పుడు మాంసం కొట్టు కాడుండేవాడ్ని, గొర్రెల్ని, మేకల్ని జీవాల్ని మా నాయన నానా ఇంసపెట్టి కోసేవోడు. వాటి అరుపులు కొట్టుకోటాలు సూడలేక పోయేవాడ్ని బాదతెలవకుండా ఒడుపుగా పీకపట్టి పుటుక్కున ఇరిసేసేవాడ్ని. సంపుతానని తెలిసేలోగానే సచ్చూరు కునేట్టు – సిటికెలో నెప్పి తెలవకుండా సంపేసేవోడ్ని .. మా నాయన 'బేస్స'ని నన్ను మెచ్చుకునేవోడు. అయ్యగారు సెప్పినాళ్ళని కూడా అట్టాగే అయ్యిగోర్ని కూడా అట్టాగే .. "

సేత్తరు? అమ్మ, అయ్యల దగ్గరుండి సక్కగా సదూకోక అంటాడు. అమ్మా నాన్న లేక పోటాన ఆడట్టా బాదపడతాడు గాని ఇల్లు తలసుకుంటే తనకి కంపరవెత్తుతాది. పేకాట, జూదం, తాగుడు, సానికొంపలు నాన్నకి లేని యెసనవంటూ లేదు. అమ్మని ఎర్రిబాగుల్దాన్ని సేసి జులం సెలా యిత్తాడు. మళ్ళీ పైరవీలు సేత్తాడు. పంచా యితీ పెద్దాడు. పేటరౌడీలా జనాన్ని బెదిరించి అధికారం సెలాయిత్తాడు. ఇల్లు పట్టదు. పెళ్ళాం పిల్లలు పట్టరు ! ఆరో తరగతి తప్పాడని గదిలో పడేసి గొడ్డుని బాదినట్లు బాదాడు. అంతే రేత్తిరి కి రేత్తిరే పారిపోయొచ్చేశాడు. ఆలోచినన్తానే అయ్యగారింటికొచ్చాడు శంకర్.

"ఏరా పొగరెక్కిందా .. కబురెట్టి ఎంతసేపైంది ?

"అయ్యగారు మంచి కాక మీదుండాడు. కళ్ళెర్రచేసి గొంతు సించుకున్నాడు. శంకర్ ఏమీ మాట్లాడలా చింతమొద్దులా చేతులు గుండెల మీద కట్టుకుని నిలబడ్డాడు. వెర్రిబాగులవెదవ .. వీడి మీద అరిచి లాభంలేదనుకున్నాడాయన .. కోపం అణచుకుని సొరుగులోంచి ఒక కవరు తీసి "ఈడే ఎట్టాచేస్తావో నీ ఇష్టం .. ఇదిగో ఛార్జీల కుంచుకో .. జాగ్రత్త పెద్దనోట్లింకో మూడు పర్సులోంచి తీసి శంకర్ మీదికి విసిరినట్టు పడేసాడు. శంకర్ రయ్యిన ముందుకు దూకి నోట్లు క్రిందపడకుండానే జిక్కించుకున్నాడు. అట్టాగే అనేసి కవరు నోట్లుజేబిలో వుంచుకుని బయటకు వచ్చేసాడు.

తెల్లవారు ఝాము. చలికాలం దట్టమైన మంచు వాతావరనమంతా కమ్ముకుని వుంది. కాలేజి గ్రౌండంతా పెద్దపెద్ద వృక్షాల నీడలతో మరింత చీకటిగా ఉంది. అంత చలిలోనూ చీకటిలోనూ వాకర్స్ క్లబ్ మెంబర్సు ఇద్దరు, ముగ్గురు యాక్షన్ షూస్, వేసుకుని మఫ్లర్, స్వెట్టర్స్‌తో వళ్ళంతా వెచ్చగా కప్పుకుని జాగింగ్ చేస్తున్నారు. పక్కనే వున్న మనిషిని కూడా గుర్తించలేనంతగా దట్టమైన పొగమంచు నిండి ఉంది. శంకర్ డేగ కళ్ళతో పొగమంచుని చీల్చుకుని గ్రౌండులో రౌండుగా జాగించ్ చేస్తూ పోతున్న వాళ్ళని చూసాడు. ఇద్దరు ముందుకు పోతున్నారు. వెనక ఒక మనిషి. తనికి కావల్సింది వాడే శంకర్ అతని సరసనే మెత్తగా నడవటం ప్రారంభించాడు. పదడుగులు నడి చాక అకస్మాత్తుగా అతని కాళ్ళకి అడ్డు తగిలాడు. అతను తూలిపడబోయాడు. అప్పటిదాకా తన పక్కన మరో మనిషి వున్న విషయమే ఆ చీకట్లో మంచులో తెలుసుకోలేక పోయాడు. ఈలోగా ముందు ఇద్దరూ చాలా వేగంగా ముందున్న రౌండ్ టర్నింగ్ తీసుకుని సర్కిల్‌కి అటువైపుకి

మళ్ళీ పోయారు.

చీకట్లో కళ్ళు చించుకుని పక్కకి చూడాలని ప్రయత్నిస్తూ .. 'ఎవరది ?' అన్నాడు శంకర్ టార్గెట్. శంకర్ మాట్లాడలేదు. అతని కాల్లోకాలుమెలేసి పడగొట్టి క్షణంలో మెడచుట్టూ సన్నని గుడ్డచుట్టి బలంగా బిగించి రెండు నిమిషాలు ఉరేసి పట్టుకున్నాడు. నోట్లోంచి అరుపు కూడా బయటికి రాలేదు. పీకతెగిన కోడిపెట్టలా కాళ్ళు చేతులు విలవిలలాడించి నిర్జీవంగా నేల మీదకు జారిపోయాడు. అవతల ముందెళ్ళిన ఇద్దరూ రౌండు పూర్తి చేసుకుని మళ్ళీ ఈ టర్నింగ్‌లోకి వస్తున్నారు. ఇంకోసారి కంఠనాళం చుట్టూ ఉచ్చు బిగదీసి అయిపోయాడని నిర్ధారించుకుని తాపీగా నడుచుకుంటూ కాలేజ్ గ్రౌండ్‌లోంచి బయటికి వచ్చేసాడు శంకర్.

రెండు రోజులు అన్ని దినపత్రికలలోనూ సంచలనం సృష్టించిన కాలేజ్ గ్రౌండ్ హత్య గురించిన వార్తా కథనాలు హోరెత్తి పోయాయి. పేపర్లు చూసాకే హతుడి ఊరు, పేరు, వృత్తి వ్యక్తిగత వివరాలు శంకర్‌కి తెలిసాయి. గుద్దెద్దు చేలోపడ్డట్టు అయ్యగారు చెప్పేవాడ్ని ఎటాక్ చేసెయ్యటం తప్ప మిగతా విషయాలేమీ వాడెవడు ... వాడికీ ఆయనకీ పగెందుకు ఇవన్నీ తనకనవసరమనుకుంటాడు శంకర్. అతనితో ఆ రోజు జాగింగ్ చేసిన వాళ్ళనీ, ఇంట్లో పనివాళ్ళనీ, సెక్యూరిటీని, కారుడ్రైవర్‌ని, పరిచయస్థుల్ని స్నేహితుల్ని, అనుచరుల్ని ఎవరెవర్నో విచారించి ఏ విధమైన ఆధారాలు దొరకనందున కేసు ముందుకు సాగటం లేదని పోలీసులు స్టేట్‌మెంటిచ్చారు. ఎవరన్నా కదిలిస్తే కాస్త హడావుడి చేస్తారు తప్ప ఇక కేసు మెల్లగా నీరుకారిపోతుందని శంకర్‌కి అర్థమైంది. గత రెండు సం॥రాలుగా ఈ ఎత్తివేత కార్యక్రమంలో చురుగ్గా పాల్గొంటున్నాడేమో ఆ రంగంలో చాలా విషయాలు గ్రహించి మంచి అనుభవమే గడించాడు. అయ్యగారి ఆనుపాన్లు, వ్యవహారాలు, అలవాట్లు, స్నేహితులు, శత్రువులు .. అన్నీ వాటంతటవే తెలిసిపోయాయి. రాజకీయ కక్షలు, ముఠాకక్షలు, వర్గపోరాటాలు అధికార ప్రతిపక్ష కక్షలు అన్నీ చదివేసాడు. అధికార పార్టీ మారినప్పుడల్లా అయ్యగారే పార్టీలోకి జంపుచేస్తాడని ఒకప్పటి రాజకీయ మిత్రులే ఇప్పుడు అపోజిషనై శత్రువర్గంలో చేరిపోతారని పార్టీలు ఫిరాయించి పాత కక్షలను తిరగతోడుకుని పుంఖానుపుంఖాలుగా ప్రత్యర్థుల్ని లేపేస్తుంటారని ఆ కార్యక్రమానికే ఎందుకో మరి తన్నెంచుకున్నాడని క్రమంగా అర్థంచేసుకున్నాడు. 'అదంతా మనకెందుకు ..? సెప్పింది సేసి రూపాయలు సంపాదించుకుంటే చాలు. పొరుగూళ్ళకెడితే రెండు మూడొందలు బేటా గిడతంది. అనుకుంటాడు. శంకర్ పనితీరుమీద, సమర్థతని, నిజాయితీ పట్ల మంచి నమ్మకం కుదిరాక ఒకటి రెండు ఇతర కేసులు కూడా వాడికే పురమాయించాడు అయ్యగారు. ఎలాగైతేనేం పోలీసుల కనుమానం రాకుండా పగడ్బందీగా వ్యవహారం నడుపుకొస్తున్నాడు శంకర్. మూడేళ్ళు వయసు పెరిగింది. వృత్తి పట్ల ధీమా పెరిగింది. కొండల్ని పిండిచేసే బలమైన కండలతో శరీరం దృఢంగా పెరిగింది. వ్యాయామం, కసరత్తు, కుంగ్‌ఫూ, కరాటే, కత్తిసాము, కర్రసాము వగైరా విద్యలు నేర్చి ప్రతిభకు మెరుగులు దిద్దుకుంటు న్నాడు. అసలే ఒత్తు ఎత్తు కలవాడేమో పదిహేనేళ్ళకే పాతికేళ్ళపైబడిన బలిష్టుడైన యువకుడిలా తయారై బాలీవుడ్ ఖల్‌నాయక్‌లా ముఠానాయకుడి స్థాయికి ఎదిగాడు. చిన్నా చితకా పనులకీ ఇబ్బందులకీ, పరిష్కారాలకీ శంకర్ సాయాన్ని ఆశ్రయిస్తున్నారు కొందరు. ఈ విధంగా స్వయం ప్రతిబతో తనకంటూ ఒక జీవితాన్ని ఏర్పరుచుకుంటున్న తరుణంలో అయ్యగారి పిలుపందింది. మునపట్లా కాకుండా అయ్యగారు కూడా నమ్మకస్థుడైన పెదకాపులా విలువిచ్చి ప్రత్యేక దృష్టితో చూస్తున్నారు. వృత్తికి ఉపయోగపడే టూల్‌కిట్ ప్రెజెంట్‌చేసి చిన్న తుపాకీ కూడా ఇచ్చి 'వుంచుకో, ఆత్మరక్షణకి మాత్రం వాడు. మిగతా విషయాలలో నీ పద్ధతే అమలు చెయ్యి. ఇది ఉపయోగిస్తే తేలిగ్గా పట్టుబడి పోతావు, అన్నాడు. ముచ్చటైన బుల్లి తుపాకీని ముద్దుగా జేబులో దాచుకుని అట్టాగే అన్నాడు శంకర్.



"వీడిపేరు ఎన్‌రాజు అలియాస్ నాగరాజు. మనోడే ఒకప్పుడు ! ఒళ్ళు బలిసి నాకే ఎసరెట్టాలని సూత్తన్నాడు. కిరాయి హంతకుల్ని పిలిపించి మనోళ్ళకిస్పాటెట్టేస్తన్నాడు ఇద్దర్ని లేపేసాడు ఇంక ఊరుకుంటే లాభం లేదు .. కానిచ్చే ..."

ఆరితేరిన షూటర్‌లా పిస్తోలు విలాసంగా గరుకు చెంపలకి రాసుకుంటూ 'రేటు పెంసాల' అన్నాడు కరుగ్గా శంకర్.

నివ్వెర పోయి 'ఒర్రీ మొనగోడి వయ్యావేట్రా' అని పెళ్ళున నవ్వి ... 'అట్నేలే .పనికానియ్యి నాలుగురెట్లిస్తా. ఇదిగో అడ్వాన్సు వారంరోజుల్లోగా పనైపోవాల .. ఈడే ఫుటో విదిగో. అడ్రస్ ఎనకమాలుండాది పనయ్యాక అగపడు ..."

తలూపి ఫోటో జేబులో వుంచుకుని 'పొరుగూరి బేరానికి మూడొందలెగస్ట్రా ఇత్తన్నారుగా' అని – ఆ ఫీజు వసూలు చేసుకుని వచ్చేసాడు. వారం రోజులు సినిమాలు షికార్లు కొట్టి–స్నేహితులతో జల్సాచేసి, మందుకొట్టి చీకులు తింటా గూడ్సు బళ్ళలోన–ఓవర్ బ్రిడ్జి క్రింద పట్టామీద నిద్రోతూ గడిపేసాడు. అనుకున్న పని అనుకున్న సమయానికి జరిగిపోయినట్టు రిపోర్టందక పోవటంతో అయ్యగారికి శివాలెత్తింది.' నేసెప్పిందేటి? నూసేసిందేటి .. తాగి తొంగోటానికంట్రా నిన్నెట్టుకున్నది .. అని నిప్పులు తొక్కిన కోతిలా చిందులేసి మళ్ళీ పురమాయించి పంపాడు. అట్నే అని వచ్చేసాడు కాని లెఖ్ఖపెట్టలేదు శంకర్. అసలావని ఊసే తలపెట్టలా.

వారంకాదు నెలరోజులు గడిచిపోయినా శంకర్ తనకు పురమాయించబడిన పని చెయ్యలేదు అయ్యగారికి. వాడితీరు అర్థం కాలేదు. వీడు ఎందుకిల్లా మొండికేస్తున్నాడో అర్థం కావటం లేదు. ఎక్కువ డబ్బు ఆశ చూపాడు. పాతకేసులు తిరగతోడించి బొక్కలోకి తోయిత్తానని బెదిరించాడు. కిరాయోళ్లని పిలిపించి మర్డర్ సేసిపడేత్తానని భయపెట్టాడు. ఎంటనే పని పూర్తి సెయ్యకపోతే నీ అంతు సూత్తానని థమ్కీ ఇచ్చాడు. పని కాలేదు. వాడి మొండివైఖరిలో ఏదో ప్రమాదంతోచి అయ్యగారు అతలాకుతలమైపోయాడు. వీడ్నిల్లా వదిలేస్తే పీకల మీదికి తెచ్చేట్టున్నాడని మనసులో బెదురు పట్టుకుంది. వాడు పూర్తిగా ఎదురు తిరిగి తన్ని ఇరకాటంలో పెట్టక ముందే దేన్లోనో ఇరికించి జైలుకి తోసేస్తే సరిపోతుందని ప్లాను వేసాడు. వేగు చుక్కల్లాటి స్నేహితుల ద్వారా శంకర్‌కి తన చుట్టూ కమ్ముకొస్తున్న ప్రమాదం తెలిసిపోయింది. చెప్పిన పని చెయ్యలేదని అయ్యగారు తనమీద పగపట్టాడని తెలిసిపోయింది. పోలీసుల దృష్టిలో పడ్డాడు. ఎక్కడున్నా వదల్రు. వలేసి పట్టేస్తారు. చేసినవీ చెయ్యనివీ ఏవేవో నేరాలు మోపి కేసులు బనాయించి మూసేస్తారు. అంతకన్నా తనంత తానుగా వాళ్ళకు లొంగిపోవటమే మంచిది. అయితే లొంగిపోయే ముందు తను చెయ్యవలసిందొకటుంది.

శనివారం వెంకన్నగుడికి, మంగళవారం ఆంజనేయస్వామి గుడికి, గురువారం సాయిబాబాగుడికి భక్తులు వెళ్ళినట్టు వారానికో సారి అయ్యగారు పడమటేడికి సెకండు సెటప్పుకాడికెళ్ళొత్తాడని శంకర్ కనిపెట్టాడు. అది ఆదివారం. ఆ రోజుకోసం వారమంతా ఎదురుచూసాడు. అయ్యగారు స్వయంగా కారు తనే తోలుకుంటూ వీధి ముంగిట్లోనే కారుదిగేసి కోటీశ్వరింట్లో దూరిపోయాడు. సరిగ్గా గంట సేపక్కడ కాలక్షేపంచేసి దర్పంగా నడుచుకుంటూ కారు దగ్గరికి వచ్చాడు. కారు స్టార్టుచేసి బ్రిడ్జి మీద కొచ్చేసరికి వెనక సీటు క్రింద నుంచి శివంగిలా మీదకు దూకాడు శంకర్. ఆధటగా వెయ్యిటన్నుల బరువు మీదపడినట్లు విచుకుపడే సరికి ఏం జరుగుతుందో గ్రహించలేక బిత్తర పోయాడు. ఓరి నువ్వంట్రా .. ఎదవనాయాల .. ఎట్రా .. వదల్ర .. వదలు'.. అని శంకర్‌ని గుర్తుపట్టి గింజుకోసాగాడు. కదలనివ్వ కుండా ఉడుంపట్టు ఒడేసిపట్టి జరుగుతున్నదేమిటో అతను తెలుసుకునే లోపే మెడకు ఉచ్చు బిగించాడు. కారు పల్టీలు కొడుతూ బ్రిడ్జి మీంచి నీటి వాలులోకి దొర్లిపోయింది.

హత్యచేసి వచ్చి స్టేషన్లో లొంగిపోయిన పదిహేను సం॥రాల కుర్రాడ్ని చూసి నివ్వెర పోయారు అధికార్లు వాడు చెప్తున్నదంతా ఆశ్చర్యంగా వింటున్నారు.

“ఇంతకాలం అతను చెప్పినట్లు డబ్బు కోసం చేసావుకదా .. మరి ఇప్పుడేం జరిగింది .. ఎందుకు అతన్నే హత్యచేసావు ..?

శంకర్ ఏదీ దాచకుండా మొదట్నించీ జరిగిందంతా చెప్పుకొచ్చాడు. అయిదొందలు బిర్యాని పాకెటు, సారా ఇప్పించేటోడు, పన్నెండో ఏట నేను మా ఇంట్లోంచి పారిపోయొచ్చేసాను. తింటానికి తిండి దొరక్క ఆకలికి మాడిపోయే ఓడ్ని. అప్పుడే టేసిన్లో ఈన నన్ను సూసిండు తనసేతికిందుండమన్నాడు. అట్నే ఉన్నా. ఇప్పటికి ఆరుగుర్నేసేసినా .. ఇప్పుడు నన్ను పిలిచి మా నాయన్నే ఏసేమన్నాడు. ఆడు మా నాయనని తెల్దు .. సరేనన్నా పుటోవు చూసాక తెల్సింది. ఊరుకున్నా. మల్లా అయ్యగారి కాడికి పోలా. పిలిపిచ్చిండు బెదిరించిండు. పోలీసులకట్టిత్తా నని నేను నాగరాజు కొడుకునని ఈడెరగడు. నేనూసెప్పలా .. తప్పుసేత్తన్నానని నాకు తెల్సింది. ఇకాపన్లు సేకూడదనుకున్నా. మానాయన్ని సంపేవరకూ ఈడు నన్నొదల్డని తెలిసిపోయింది. మా నాయనంటే నాకు వల్లమాలిన కోపమే. ఆడుట్టి తాగుబోతు, తిరుగుపోతు , మాయమ్మని, నన్ను నానాకట్టాలు పెట్టేవోడు, ఆడుండలేక అందుకే పారిపోయొచ్చే సినా .. అయినా కానీ మా నాయన్నే నేను సంపలేనుగదా నేనాడి కొడుకును గదా! .. సంపూతావాలేదాని నన్ను బెదిరిత్తన్నాడు నాయాల. నేనెట్టా ఊరుకుంటా ఎత్తేసా ... సెప్పానుగా ఆరు హత్యలు చేసినా ఆల్లెవరో నేనెరగ ఆళ్ళ మీద నాకేమి కోపం పగలేదు. తింటానికి డబ్బులులేవు. ఐదొందలిచ్చేవాడు కేసుకి. తిన్నంత .. తాగినంత ఒప్పుకున్నా సెప్తన్నాగా ఈడితో ఏడుగురు ! మీ ఇష్టం ఏవన్నా సేసుకోండి.”

అధికారపక్ష నాయకుడికి కుడిచెయ్యి దండోపాయంతో ఆ ప్రాంతాన్ని చిటికెన వేలితో శాసిస్తున్న పెద్దమనిషి ఆయన ఎవరో ఏమిటో తెలియదు. అయ్యగారని తప్పపేరు కూడా ఎరగడు. నిండా 14, 15 ఏళ్ళు కుడా లేని పసివెధవ .. ఇంత నేర్పుగా ఇన్ని హత్యలు చేసాడంటే వాళ్ళే నమ్మలేక పోతున్నారు. గతరెండు మూడేళ్ళుగా జరిగిన హత్యల వెనక ఆయనున్నాడన్న అనుమానమైతే డిపార్టుమెంటుకి వుంది. కాని కేసుపెట్టటానికి తగిన ఆధారాలు లేక ఏమీ చెయ్యలేక పోయారు. పైన రాజకీయ అండదండలున్న మనిషి దగ్గరికి తగిన సాక్షాధారాలు లేకుండా ఎవరు వెళ్ళగలరు ? అయితే ఈ మొండి పిండాన్ని ప్రయోగించి ప్రత్యర్థులమీద తన పగతీర్చుకున్నాడన్నమాట. వీడు కూడా తెలిసి చేసాడో తెలియక చేసాడో కాకలు తీరిన, కరుడుగట్టిన నరహంతకుడిలాగే అనుమానించడానికొక్క చిన్న ఆధారం కూడా వదలకుండా నేర్పుగా చేసాడు. ఆ టెక్నిక్కు వాడే చెప్పాడు “సిన్నప్పుడు మాంసం కొట్టు కాడుండేవాడ్ని, గొర్రెల్ని, మేకల్ని జీవాల్ని మా నాయన నానా ఇంసపెట్టి కోసేవోడు. వాటి అరుపులు కొట్టుకోటాలు సూడలేక పోయేవాడ్ని బాధతెలవకుండా ఒడుపుగా పీకపట్టి పుటుక్కున ఇరిసేసేవాడ్ని. సంపుతానని తెలిసేలోగానే సచ్చూరుకునేట్టు – సిటికెలో నెప్పి తెలవకుండా సంపేసేవోడ్ని .. మా నాయన 'బేస్స'ని నన్ను మెచ్చుకునేవోడు. అయ్యగారు సెప్పినాళ్ళని కూడా అట్టాగే అయ్యిగోర్ని కూడా అట్టాగే .. ”

వాడి అమాయకమైన మాటలకి వినేవాళ్ళకి ఆశ్చర్యం, బాధ కలిగాయి. ఏదో కారణం వల్ల పసితనంలో ఇంటి నుండి పారిపోయి తల్లి తండ్రుల రక్షణకు దూరమై వీధిపిల్లలుగా మారిన వాళ్ళని కొందరు తమ స్వార్థ ప్రయోజనాలకోసం ఏ విధంగా హంతకులుగా, నేరస్థులుగా మారుస్తున్నారో ననటానికి ప్రత్యక్ష ఉదాహరణగా నేరాన్ని ఒప్పుకుని తమ ఎదుట నిలబడ్డ శంకర్‌ని జాలిగా చూస్తున్నారు.